# ★ ఆర్థికోపన్యాసాలు ★

[కథానిక]

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

"అంతా అయిపోయింది! భూమీ, ఇల్లూ వాకిలీ, తోటా దొడ్డీ-సమస్తమూ అప్పులవాళ్ల పాలయింది. కట్టుగుడ్డలతో వీథిలో నిలబడ్డావు. ఇక ఏం చేస్తావు?"

"ఏమో! ఇంకా నా దగ్గిర అయిదువందల రూపాయలు మిగిలింది. అది అయిపోయిన తరవాత ఆలోచిస్తాను."

"అది కాస్తా అయిపోయిన తరవాత ఇంకా ఆలోచించే దేమిటి? ఆలోచన ఇప్పుడే చెయ్యి. అంతగా అయితే ఏం చెయ్య గలుగుతావో అది ఈ కాస్తా అయిపోయిన తరవాత చేస్తువుగా!"

"ఆలోచించి చేసేదీ ఏమీ కనిపించదు, ఈ డబ్బు అయిపొయ్యేదాకా నిశ్చింతగా ఉండటం తప్ప!"

"ఇది ఎంత కాలం వస్తుం దని నీ అభిప్రాయం?"

"జాగ్రత్తగా వాడుకుంటే ఈ కరువులో నెల కొక నలభైతో హాయిగా కాలక్షేపం చెయ్యవచ్చును. ఒక సంవత్సరం వెళ్లిపోతుంది."

"ఈ వివేకం నీకు నాలుగేళ్ల క్రితమే ఉంటే? నీ మైనారిటీ వెళ్లిన ఈ నాలుగేళ్లలో ఎంతఖర్చు చేశావో నీకు తెలుసునా?"

"ఏమో!"

"నాకు తెలుసు. ఇరవైవేలు. సాలుకు అయిదువేలు! సంవత్సరానికి అయిదు వందల చొప్పున ఖర్చు పెట్టుకుంటే నలభై ఏళ్ల గ్రాసం! నీకీ దరిద్రం లేకపోను!"

"లక్షరూపాయల ఆస్తీ నా ఇరవై వేలఖర్చుకే ఆహుతి అయిపోయిందా? ధరలు మూడోవంతవుతయ్యని నేను కలగన్నానా?"

"ఎంత చెట్టు కంతగాలి. అంత ఆస్తిమీదట కష్టో సుఖ్ఖో అప్పుండటం సహజమే అనుకో. అందుకనే నేననే దేమంటే ఎనభైవేల ఆస్తి పోయినా మిగిలిన ఇరవైవేల ఆస్తీ ఉండేదిగా! అప్పుడు ఇరవైవేల ఆస్తి అంటే ఈ రోజుల్లో అధమం యాభైవేల ఆస్తి అన్నమాట! ... మాట్లాడవేం?"

"నీలెక్క నాకు అయోమయంగా ఉంది. అప్పటి ఇరవైవేల ఆస్తి ఇప్పుడారు వేల ఆస్తి అవుతుంది. ఆ రోజుల్లో, ఆ ధరల్లో ఆస్తంతా అమ్ముకుని ఈ రోజుల్లో కొనుక్కుంటే నువు చెప్పేమాటలో ఏమైనా అర్థం ఉంటుంది. ఆస్తి యావత్తూ అమ్ముకుని డబ్బుచెయ్యాలని నాకెట్లా తట్టుతుంది?"

"నీకు బ్రహ్మదేవుడుకూడా చెప్ప లేడు. అంతా అయిపోయింది. ఇక నువుచేసే దేమీ లేదు-పశ్చాత్తాపపడటమూ, సరిఅయిన నీతి నేర్చుకోవటమూ తప్ప!"

"దానివల్లా ప్రయోజనం కనిపించదు."

"పోనీ, నీ ఖర్మం! నేనేం చెయ్యను?"

"ఆడబ్బు జాగ్రత్తగా భద్రం చేసుకొని పొదుపుగా వాడుకుంటున్నావా?"

"అయిపోవచ్చింది. ఇం కోవందో ఏమో ఉంది."

"నాలుగు నెల్లలోనే! నెలకు వందచొప్పున తగలేశావా?"

"ఎట్లా ఖర్చుపెట్టానో జ్ఞాపకంలేదు. నేనేమీ దుర్వ్యయం చేసినట్టేలేదు. ఎట్లాఅయిపోతేనేం? అయిపోయినమాట నిజమేకదా?"

"బాగుంది! ఈ వందా మరోనెల్లో ఖర్చు చేసేసి ఆపైన ఏంచేస్తావు?"

"అది ఎప్పటికైనా ఉన్న సమస్యేగా! నా జీవితమల్లా వెళ్లిపొయ్యేటందుకు నాదగ్గిర డబ్బు ఎట్లాగూ లేదు. ఎప్పటికో అప్పటికి నేను ఏదో ఒకటి చేసితీరాలి. అది దేవుడే చెప్పాడు..."

"ఆగోపాలంగాడికి పాతిక రూపాయ లిచ్చావుటగా? నీకున్న సంపదలోంచి!" "నువ్వయితే ఏం చేస్తావు? వాడి భార్య మంచాన పడింది. పిల్లలిద్దరూ మంచానపడ్డారు. రెండోవాడు చావటానికి సిద్ధంగా ఉన్నాడు. డాక్టరు ఇంజక్షనులు చెయ్యాలన్నాడుట. మళ్లీ పంటదాకా గోపాలంచేతికి కానీరాదు."

"అవుననుకో. అయితేమాత్రం తినకుండాలిన ధర్మమా?"

"ఇందులో తినకుండాలినవసరం ఏముంది? నాదగ్గిర ఇంకా పాతికో నుప్పయ్యో ఉన్నై."

"మిగిలిందంతా ఖర్చయిందీ? నాలుగురోజుల క్రితమేగా వంద ఉన్నయ్యన్నావు?"

"ఖర్చయింది."

"ఎట్లా?"

"ఏమో! ఏంచెప్పను? దానికీ దీనికీని!"

"అయ్యయ్యో! ఈ విధంగా నీకెప్పటికి వివేకం వస్తుంది? నాకు తెలుసును. ఇంకా ను వ్వా సత్యనారాయణనూ, సూర్యనారాయణనూ పూసుకు తిరుగుతావు. వాళ్లకేం పెద్ద ఉద్యోగస్థులు. రూనాయలు పరిచి వాటిమీద నడుస్తారు. అదివరకల్లా అటూ చేసే నీ సంగతి ఇట్లా అయింది. ఇప్పటికైనా వాళ్లని వదిలెయ్యరాదూ? ... మాట్లాడవేం?"

"ఏం మాట్లాడను? నా డబ్బంతా పోయిన తరవాత నాకు కనీసం ఒక మహోపకారం జరిగింది. నా చెడ్డస్నేహితు లెవరున్నారో వాళ్లంతా జారుకున్నారు. నాకు మిగిలిఉన్న కొద్దిమందినీ చూస్తూ చూస్తూ ఎట్లా వదులుకోను?"

"వాళ్లిద్దరూ నీకు మంచి స్నేహితులేం? వాళ్లతో పరుగులు తియ్యలేని మర్నాడు తెలుస్తుంది వాళ్లు నీకెంత మంచి స్నేహితులో!... అంత మంచి స్నేహితులైతే నీకొక చిన్న ఉద్యోగం ఇప్పించరాదూ?"

"నే నడిగితే ఇప్పిస్తారు."

"అడక్కుండా ఇప్పించలేరేం? అదేనా వాళ్ల స్నేహితం?"

"కొంచెం ఆలోచించు. వాళ్లతో పాటుగా తిరిగే వాడికి ఏదో చిన్న ఉద్యోగం ఇప్పించటం వాళ్లకు అవమానం చెయ్యటమల్లే ఉండదా?"

"ఉద్యోగం తీసుకోవటం నీ కవమానమల్లే ఉంది! అంతకన్న ఇంకేమీ కనిపించ లేదు! ఒక చెంప దారిద్ర్యం ఆవేశించిఉంటే మొహమాటాలా?"

"ఎందుకు కాకూడదు? దారిద్ర్యం పెద్ద సమస్యకాదు. నువు చిన్నతనంనించీ దారిద్ర్యం అనుభవించావు. వారాలు చేసుకుని చదువుకున్నావు. పరీక్షలు ఘట్టున పాసయినావు. కాలేజీలోనించి తిన్నగా ఆఫీసులో పెట్టావు. నీకు దారిద్ర్యం సమస్య అయిందా? ఒకపూట తిండిలేకుండా నువు గడిపినట్టే నేనూ గడపగలను. అది కష్టం కాదు. కాని నీమాదిరిగా నేను తిండితినలేనని ఎవరితోనూ చెప్పలేను. ఒకపూట తిండికి ఎవరినీ ఆశ్రయించలేను. నాదగ్గిర డబ్బుండగా ఎవరి డబ్బు యినా నిశ్చింతగా ఖర్చు చేశాను. నా దగ్గిర కానీకూడా లేనప్పుడు ఆ కానీ మరొకరిని అడిగి పుచ్చుకోలేను. నీ కా తేడా తెలీదు అసలుసమస్య దారిద్ర్యంకాదు—సంస్కారం! నా స్నేహితులైనా దారిద్ర్యం కన్న నా సంస్కారాన్ని ఎక్కువగా చూస్తారు. అట్లా చూడగలిగినవాళ్ల నేనింకా స్నేహితులుగా భావిస్తున్నాను."

"నువ్వు సంస్కారమనేది ధనమదాంధత్వం"

"కావచ్చును!"

"జీవితం తెలుసుకోక ఊహా ప్రపంచంలో ఉండిపోయి ఇటువంటిమాటలుమాట్లాడతారు!"

"ఊహాప్రపంచంలోకి ఎన్నడూ పోక జీవితమంతా కూలీకీ చెప్పేవేతలూ అనుకోవటం మాత్రం ఏమంత ఘనమో నా కర్థం కాలేదు."

"అర్థం కానందుకు బాధ నీకా, నాకా?"

"కోపం తెచ్చుకోకు— నా దారిద్ర్యం విషయం నాకన్న నువ్వేమాత్రమూ తక్కువ బాధపడుతున్నట్టు కనిపించలేదు!

"ఎక్కడా కనిపించటం లేదు? మనం కలుసుకుని రెండు నెలలు కాలా?"

"పైనే అయింది. నువ్వే వెనకటి మాదిరిగా రావటంలేదు. నాభార్య ఒకటి రెండు సార్లు అన్నది. కూడానూ!"

"అవునవును. నా కీమధ్య బొత్తిగా తీరటం లేదు...ఎట్లా ఉంటున్నావు!"

"అట్లా!

"డబ్బంతా అయిపోయింది కాదూ?"

"ఎన్నడో!"

"మరి? —

"నా భార్యమెళ్లో గొలుసు అమ్మేశాను."

"ఎంత దారుణం!"

"నీ భార్య మనిషికాదు దేవత అని నీ కెన్నడన్నా అనిపించిందా?"

"లేదు నాభార్య నా కెన్నడూ తన నగలివ్వలేదు!"

"ఎప్పుడన్నా నీ కవసరం కలిగిందా?"

"అనేకసార్లు. నేను నగ లమ్ముతానన్నప్పుడల్లా నా పెళ్లాం ఏడిచి రాగాలుపెట్టేది!"

"నా భార్యకూడా ఏడిచింది."

"గొలు సమ్మానన్నావు?"

"అందు కేడవలేదు. తన నగ లమ్మినందుకు నన్నందరూ లోకువగా చూస్తారని."

"ఆస్తంతా పోయినందుకు నీభార్య దుఃఖించ లేదా?"

"దుఃఖించింది. నన్ను పసిపిల్లల్లే కరుచుకుని ఏడిచింది. ఆమనిషికి నామీద అంతప్రేమ ఉందని అదివర కెరగను. ఈ దారిద్ర్యం తెచ్చిపెట్టినందుకు నేను భగవంతుణ్ణి ఒకవిధంగా మెచ్చుకున్నాను. నాకు నాభార్యని చూపించాడు!"

"నువు దరిద్రుడల్లే మాట్లాడటం నేర్చుకోవాలి. ఈ కబుర్లతో నువ్వు దారిద్ర్యాన్ని ఎదుర్కోలేవు."

"పర్సు ఇంటిదగ్గిర మరిచిపోయి బజారుకు వెళ్లినవాడికంటే, పొరుగూళ్లో ఉండి డబ్బు పోగొట్టుకున్నవాడికంటే నేను దరిద్రుణ్ణి కానేమో!"

"నీసంగతి నాకేమీ అర్థంకావటంలేదు. నీకు డబ్బు ఎక్కణ్ణించి వస్తున్నది? వెనకటికీ ఇప్పటికీ నాలో మార్పేమీ కనిపించదు. ఇట్లా కాలం ఎంతకాలం వెళ్లబుచ్చగలవు? ఇప్పుడెట్లా వెళ్లబుచ్చుతున్నావు?"

"నేను దారిద్ర్యంలో ఉండటంచూసి సహించనివాళ్లు, నేను దారిద్ర్యం అనుభవించటానికి వీల్లేదని తీర్మానించుకున్నవాళ్లు ప్రపంచంలో ఇద్దరు ముగ్గురున్నారు. వాళ్లప్రేమమీద బతుకుతున్నాను. అట్లా బతికే అధికారం నా కుందో లేదో నాకైతే తెలియదు. వాళ్లుజీవించిఉండగా లేదని నానోటిమీదిగా అనటం కృతఘ్నతగా తోస్తున్నది. వాళ్లు నాకు డబ్బేకాక అది ఉపయోగించే అధికారంకూడా ఇస్తున్నారు."

"నీకు మతిపోయింది! వాళ్లిస్తేమాత్రం నువు తీసుకోవటమేమిటి? వాళ్లమీద నీకుగల సహృదయత్వమంతా స్వార్థంగాని ఇంకొకటికాదు—నూటికి నూరుపాళ్లూ స్వార్థం!"

"స్వార్థమే ప్రేమ అనీ, అదే భగవంతుడనీ ఇంకా నువు తెలుసుకోలేదా?"

"నీకు కృతజ్ఞత అనేది లేదా?"

"అది తప్ప ఇంకేమీ లేదు."

"అయితే నీకు సహోదరులుగా ఉన్నవాళ్లమీది భారం ఎందుకు తగ్గించవు? ఉద్యోగం ఎందుకు సంపాదించవు? నెల కొక పాతిక సంపాదిస్తే అంతవరకైనా వాళ్లకు తేలిక అవుతుందికదా?"

"నేను ప్రయత్నం చెయ్యలేదా? లాభం లేదు. నాకు చిన్నఉద్యోగాలు సంపాదించటం చాతకాదు."

"ప్రయత్నించావా?"

(15 వ పేజీ చూడుడు)

## సింహళ దేశంలో ఆంధ్రరాజులు

శ్రీ ఆచంట లక్ష్మీపతి

సింహళదేశం మధ్యలో మెట్ట ప్రదేశాలలో మిక్కిలి రమ్యమై, ఫలవంతమైన కొండ లున్నాయి. ఆప్రాంతపు రాజ్యానికి కాండీరాజ్యమని పేరు. అక్కడివారు బౌద్ధమతమును అవలంబిస్తారు. వారు అనాదిగా తమరాజులను హిందూదేశము (జంబూద్వీపము) నుండి యే రప్పించుకొంటూవుండేవారు. అదీ వారి అనూచాన ఆచారము. 1707-వ సంవత్సరం మొదలు అఖరుదశలో – అనగా 1815 లో బ్రిటిషువారి ఆక్రమణకు అగ్గలమయ్యే



సింహాళంలో ఒకానొకప్పుడు రాజులుగా ఉండిన ఆంధ్రులు - కాండీలకులపెద్ద

వరకూ ఈరాజ్యమును ఆంధ్రరాజులే – అనగా తెలుగు మాటలాడువారే పాలిస్తూ వుండినారు. వారు ప్రథమంలో విజయనగరంనుండి అక్కడికి వెళ్లినారట. ఇక్కడి కన్యకలనే తీసుకొని పెళ్లి వివాహములు చేసుకొంటూ వచ్చిరట. తరువాత క్రమంగా మధుర జిల్లానుంచి తెలుగుమాట్లాడే కన్యలను కొనిపోయి వివాహమాడేవారట. వీరిలో కడపటిరాజు పేరు శ్రీ విక్రమ రాజసింహ. ఆయన భార్య పేరు వెంకట రంగాజమ్మాదేవి. వారి రాజ్యపరిపాలనను గురించి ప్రజలు ఇప్పటికీ మిక్కిలి అభిమానంతో చెప్పుకొంటూరు. వారు ఇండ్లల్లో తెలుగుభాషనే మాటలాడేవారట. హిందూమతమును అవలంబిస్తూ హిందూ దేవతలను ఆరాధిస్తూ వున్నప్పటికీ వారు బౌద్ధ మతము యొక్క పరిపాలనకే తోడ్పడుతూవుండేవారట. ఈ ఆంధ్రరాజులును, ఆంధ్రులును ఆదేశంలో తమ ఆచారవ్యవహారాలనూ, నాగరికతనూ ఎంతవరకు వ్యాపింపజేస్తూ వుండిరో



కాండీ యువతి

చారిత్రకంగా పరిశోధింపవలసివుంది. ఇప్పటికికూడా ఆదేశంలో వ్యాపారంనిమిత్తం వెళ్లి సకుటుంబంగా నివసిస్తున్న కొంతమంది తెలుగువారున్నారు. సామాన్యంగా వారందరూ కోయంబత్తూరు, నెలను జిల్లాల నుండి వెళ్లినవారే. వారు సర్వసాధారణంగా బట్టలవ్యాపారం చేస్తూవుంటూరు. వారు సామాన్యంగా ఇళ్లల్లో తెలుగే మాట్లాడుతున్నారు.

## మృత్యుంజయులు

అత్యుష్ణ దేశాలలో మలేరియా తరతరాల నుంచీ వున్నది. ఇండియాలో ఏటా 30 లక్షల మంది మలేరియావల్ల మరణిస్తారు. దానికి కారణాలు తెలుసుకున్నారు. కాని హాని మార్పు లేకుండా వున్నారు, అది చాలా ఖర్చుతో కూడుకున్నది కనుక.


ఈ వ్యాధికి కారణం కనిపెట్టింది ఇద్దరు మహనీయులు, లూయీలావెరన్ అనే ఫరాసు దేశస్థుడు, సర్ రొనాల్డు రాస్ అనే ఆంగ్ల దేశీయుడు. ఆ ఫరాసు దేశస్థుడు మలేరియా వ్యాధిపీడితుని రక్తంలో క్రిములుంటాయని తొలిసారి 1880 లో కనిపెట్టినపుడు ఆయన్ని చూసి నవ్వినారట. కాని వెంటనే కొందరు ఇటాలియన్ డాక్టర్లు కూడా అదే నిర్ణయానికి రావటం వల్ల నమ్మవలసి వచ్చింది.

తరువాతి సమస్య, ఈ క్రిమి రక్తంలో ఎలా ప్రవేశిస్తుంది అని? ఈ విషయంలో ఇండియన్ మెడికల్ శాఖలో పనిచేస్తున్న సర్ రొనాల్డు రాస్ అనే ఆయన అనేక కష్టములకు పాల్పడి, దోమ వెనుక దోమను పరీక్షించి ఆఖరుకి అనోఫిలీస్ అనే దోమలో ఈ క్రిములు పెరుగుతాయని కనిపెట్టినాడు.

నేటివరకు కూడా బ్రిటిష్ సామ్రాజ్యానికి గొప్ప హాని కల్గిస్తున్నదదే క్రిమి. అందరి మానవులకు అది పరమ శత్రువు, జాతి సమితివారి మలేరియా కమిషనువారు జ్వరపు ఋతువులో జ్వరం రాకుండుటకు గాను రోజూ 6 గ్రైనుల క్వైనయిన్ను, జ్వరమున్నచో తగ్గిపోవుటకు 5 లేక 7 రోజులవరకు రోజు 15 నుండి 20 గ్రైనుల క్వైనయిన్ను పుచ్చుకుంటే మంచిదని తెల్పియున్నారు. ఆ కమిషనువారు తమ 1938 సం॥ నివేదికలోని 124-వ పేజీలో క్వైనయిను చాల నిరపాయకరమైనదనియు, అందుచేత వైద్యుల సలహా అక్కర్లేకుండానే దానిని వాడవచ్చు ననియు తెల్పిరి.

మలేరియా విషయంలో మూడు దేశముల వారు మూడు స్థలాల్లో ప్రత్యేకంగా కృషిచేల నప్పటికి వారి కృషియొక్క ఫలితాలు మాత్రం మానవ జాతికి చాల ఉపయోగవంతమైనాయి. వారు నిజముగా మృత్యుంజయులు. M 233

ఒక గంటలో యౌవనము!
రమణవిలాసిని వటికా
ఒకగంటకుముందుగా పాలతో ఒకమాత్రను సేవించినంతట, వృద్ధుడుసయితము నవ యౌవ్వనుడగును. ఒక డబ్బీ ఖరీదు రూ. 1
మదనమంజరి ఫారసీ,
184, (A) సైనాబజారు, మదరాసు.
బ్రాంచి:—డాక్టరు. యం. నాగయ్య, విశాఖపట్నం సీ. అండ్ కో. మెయిన్ రోడ్డు.




## వార్ధా, సేవాగ్రామము

కట్టా గంగయ్య

వర్ధా నగరము చాల పెద్దదే- ఆ పట్నమంతయు శ్రీ శేఠ్ జమునాలాల్ బజాజ్ మయమనియే చెప్పవచ్చును. ఆ మహామహుని చే కట్టింపబడిన దివ్య భవనములు. ఆ దానకర్తనిచే నెలకొల్పబడిన సంస్థలు, వాటి పేర్లను పెద్దవగు ఆ భవనముల తీరు చెప్ప నలవికాదు. కాంగ్రెసువర్కింగు కమిటి మీటింగుజరుపబడుచున్న చక్కని భవనము జమునాలాల్ మహాశయునిదే-అందలి యేర్పాట్లు-నౌకరులు చేయు సపర్యలు చాల బాగుగా నున్నవి. ఈ భవనమునకు రెండు ఫర్లాంగుల దూరమందే వేరొక మంచి అందమగు మేడగలదు. అందులోనే వారి కుటుంబము యిదివరలో నివసించుచుండెను.

### సేవాగ్రామము

మహాత్మాజీ నివసించు సేవాగ్రామము వర్ధా స్టేషనునుండి 6 మైళ్ల దూరములో వుండవచ్చును. ఇప్పుడు సేవాగ్రామమునకు రోడ్డు వేయబడినది. ప్రాతఃకాలమునుండియు కాలినడకను వెళ్లువారు టాంగాలపై వెళ్లువారు— అటునుండి తిర్గి వచ్చేవారు కనిపించు చుందురు. పొలాల మధ్యనుండి రోడ్డు వేయబడినది. సేవాగ్రామమని పిలువబడు గాంధీజి ఆశ్రమములో చాల యిళ్లు కట్టబడినవి. అవి అన్నియు పల్లెటూరిలో వుండు ఇండ్లతీరుగనే నిరాడంబరముగ కట్టబడినవి. మహాత్ముని కుటీరము చాల చిన్నది. నేల మట్టమున కట్టబడినది.


దేశాయిగారి గది చిన్నది. అందులోనే చిన్న బీరువాలనిండుగ పుస్తకములు- క్రిందచాపలమీద పుస్తకములు - వార్తాపత్రికలతో గది అంతయు నిండియుండును. వారు విరామకాలమందు యేక దీక్షతో "యెరవాడ చక్ర" మను రాట్నముపై నూలు వడుకుచుందురు.

ఇప్పుడు సేవాగ్రామమందు వక చీనా దేశీయుడు-వక ఐరోపీయుడు వున్నారు. ఆశ్రమమందు చిన్న ఆసుపత్రి- మంచినీళ్ల వలివేంద్రయు గలవు.

సేవాగ్రామమునుండి వార్ధాకువెళ్లేదారిలో బజాజుగారిచే నెలకొల్పబడిన 'మహిళాశ్రమ' మున్నది. అక్కడ చాల పెద్దభవనములుగలవు. అన్ని ప్రాంతములనుండియు యువతీమణులు వచ్చి అక్కడ చదువుకొనుచున్నారు.

ఇంకా వార్ధాలో చూడవలసినది మగన్‌వాడీ-యిక్కడ చేతితో కాగితములు తయారుచేయుట, తేనెటీగల పరిశ్రమ, రంగుల తయారు, సబ్బు పరిశ్రమ, గానుగ, తిరగలిలో బియ్యము తయారుచేయుట, తిరుగళ్లు తయారు మొదలగు చేతిపనుల పరిశ్రమలు చాల గలవు. మగన్‌వాడ్ వస్తు సంగ్రహాలయములో పలు రకములగు వింత వింత దేశీయవస్తువులు గలవు. అందులో కొన్ని వందలయేండ్లక్రింద రోములో తయారుచేయబడిన ఖద్దరు, చీనాలో, పెషావరులో అఫ్గనిస్థానములో తయారుచేయబడిన ఖద్దరువస్త్రములు గలవు యివి అన్నియు గాంధీగారిచే ప్రెజెంటు చేయబడినవి.

మహాత్మాజీ వెళ్లిన తర్వాత వర్ధా ప్రపంచ ప్రఖ్యాతి పొందినది. ఆ విధముగనే నగరము కూడ వృద్ధి పొందుచున్నది. ఇంకా చాల భవనములు కట్టబడుచునే యున్నవి. ఇకముందు దీని మహాదశ యెటులుండ గలదో వూహించుటకు కూడ నశక్యముగ నున్నది. స్వరాజ్య పరిపాలనయందు ప్రభుత్వ ప్రధాన నగరము కానున్నదేమో!



కొక్కోకము:—64 చిత్రపటములతో 302 పేజీలు గల పెద్ద పుస్తకము ధరరు1/-పోస్టు ఖర్చులు అ. 5. ఇందులో స్త్రీపురుష శృంగార రహస్యములు గలవు.
మహారాజబుక్ డిపో, 18, టీటు,జి.టి.మద్రాసు.

## యుద్ధసామగ్రి తయారు

### 1918 లో కన్న ఇప్పుడు చాలా యెక్కువగా ఉన్నది

ఫిరంగులు మందుగుండ్లు ఇతరయుద్ధపరికరములు సైనికదుస్తులు సుమారు 20 వేల రకములు ఇండియాలో తయారగుచున్నవి. ఇండియాలో ఈ పరిశ్రమను ప్రభుత్వంవారు సకలవిధములను ప్రోత్సాహమిచ్చుచున్నారు. అడిగిన రకములను తయారు చేయజాలక పోయినను తయారు చేసినటువంటి తక్కిన్న రకములను గూడ ఒక్కొక్కమారు స్వీకరించుచున్నారు. అడుగునప్పుడు కూడ సాధ్యమైనంతవరకు తయారుచేయగల రకములనే అడుగుచున్నారు.

ఫిరంగుల ఫ్యాక్టరీలు గత యుద్ధముయొక్క చివర 7 నెలలలో తయారుచేసిన దానికన్న ఈ యుద్ధారంభమునుండి జరిగిన 8 నెలలలో ఎక్కువగా తయారు చేయ గలిగినవి. గత యుద్ధాంతమున ఏర్పాట్లన్నియు పూర్తియై,తయారు జోరుగా కొనసాగుచుండెను. ఈ యుద్ధారంభమున తయారుకు కావలసిన ఏర్పాట్లు ప్రారంభించవలసివచ్చెను అట్లయ్యును అప్పటికన్న ఇప్పుడు ఎక్కువ తయారగుట గొప్ప విశేషము.

యుద్ధారంభమైన 8 నెలలలో ఫిరంగుల ఫ్యాక్టరీలో సిబ్బంది అంతకుముందుకన్న రెండింతలయ్యెను. అంతకుముందు 61 మంది ఉన్నతోద్యోగులు 367 నాన్ గెజెటెడ్ ఉద్యోగులు, గుమాస్తాలు కార్మికులు 16 వేలమంది ఉండిరి యుద్ధారంభమైన తర్వాత 104 మంది ఉన్నతోద్యోగులు, 687 మంది నాన్ గెజెటెడ్ ఉద్యోగులు, గుమాస్తాలు కార్మికులు 85,*00 మంది. సిబ్బందితో పాటు తయారు కూడ హెచ్చినది.

ఫిరంగిగుండ్లు 12 ఇంతలు తయారగుచున్నవి. చిన్నతుపాకుల మందుగుండ్లు 2½ ఇంతలు, రైఫిలులు 1¾ ఇంతలు, రెస్పిరేటర్లు 7 ఇంతలు, రెస్పిరేటరుకంటె యితర్లు 22½ ఇంతలు, సిగ్నల్ కార్ట్రిడ్జెస్ 5½ ఇంతలు, ఇంజనీరు ఇత్యాదులు 3½ ఇంతలు తయారగుచున్నవి.

పర్యవేక్షణాధికారులు గాను యంత్రప్రవీణులు గాను పనిచేయుటకు తగినంతమంది లభించుటకై ఈ పనులు చేయుటలో చాలామందికి శిక్షణ ఇచ్చుచున్నారు. 88 అప్రెంటిసులు. 300 మంది యంత్రప్రావీణ్యతగలవరచుకొనుటకై శిక్షణ పొందుచున్న లేతవయస్సువారు ఉండెడి వారు. ఈ సంఖ్యలు 166 కి 900 హెచ్చినవి.

## ఇండియాలో యుద్ధోపకరణాలు

### హెచ్చుగా తయారుచేయించడానికి ప్రయత్నాలు

ఇండియాలో యుద్ధోపకరణాలను చాలా హెచ్చుగా తయారుచేయించడానికి యిపుడున్న ఫ్యాక్టరీలలో తగినయేర్పాటులను చేసేనిమిత్తం ఇండియా దొరతనంవారు యేడు కోట్ల రూపాయలను వ్యయపరచడానికి నిశ్చయించారు. ప్రతి ఆర్డినెన్సు ఫ్యాక్టరీని పెంచి కడతారు. కొత్త కొత్తపద్ధతులప్రకారం అన్ని యుద్ధోపకరణాలను వీటిలో చాలా హెచ్చుగా తయారుచేయిస్తారు.

ప్రబలమైన ప్రేలుడు సామగ్రులను తయారు చేసే యంత్రాల నమర్చడానికి 90 లక్షల రూపాయలను వ్యయపరుస్తారు. ఉక్కుమరల నిమిత్తమున్న చాలా ఆర్డరులు యిదివరకే ఇండియా దొరతనంవారికి వచ్చివున్నాయి. బ్రిటను నుంచి కొంతమంది ప్రవీణులు యిండియాకు వచ్చారు. వీరున్న, ఇండియాలోవున్న ప్రవీణులున్న కలిసి పనిచేస్తారు.

తుపాకుల మొదలయిన చిన్న ఆయుధాలఅమ్యూనిషనును తయారుచేసే ఫ్యాక్టరీల ప్రోపెల్లంటుల నిమిత్తం9400000 రూపాయిలనువ్యయపరుస్తారు. ఆల్కహాలులోనుంచి అసిటోనును తీసే పెద్ద యంత్రాలనకూడా యీ ఫ్యాక్టరీలలో అమరుస్తారు. ఇండియాలో పంచదార పరిశ్రమ కిది అనుబంధపరిశ్రమ.

చిన్నఆయుధాలను తయారుచేసే ఫ్యాక్టరీల నిమిత్తం 1,50,00,000 రూపాయలను ఖర్చు పెడతారు వీటిలో రెండు రెట్లు హెచ్చుగా చిన్న ఆయుధాలను తయారుచేస్తారు. మందుగుల్లలు (షెల్సు), గాలిబాంబులు, భూమిమందుగనులు, భూమిలోపలిగనులు మొదలైన వాటిని విస్తారంగా చేసే ప్రాజెక్టుయిలు ఫిల్లింగు నిమిత్తం 84,00,000 రూపాయలను ఖర్చు చేస్తారు సైనికప్రధానకార్యాలయంలో ప్రవీణులైన మెకానికలు ఇంజనీరులు, కెమిస్టులు, సివిలు ఇంజనీరులు మొదలైనవారు వీటికన్నిటికి ప్లానింగుచేశారు. ప్రతి ఆర్డినెన్సు ఫ్యాక్టరీలోను యీ ప్రాజెక్టుల నన్నిటిని కొనసాగించడానికి ప్రవీణులను నియమించారు. ఇండియాలో గొప్ప గొప్ప పారిశ్రామిక సంఘాలవారందరూ ఫాబ్రికేటెడు స్టీలుతో భవనాలను కట్టడంలోను, క్రేనులను అమర్చడంలోను, యంత్రాలను తయారు చేయడంలోను సహాయం చేస్తున్నారు.

ప్రత్యేక పద్ధతిని ఇండియాలో ఆర్డినెన్సు ఫ్యాక్టరీలను యేర్పరచడానికి బ్రిటను దొరతనం వారు తమకున్న ధ వస్తుసంపదల నన్నిటిని పూర్తిగా ఇండియాదొరతనంవారికి వశపరిచారు. ఇండియాలో ఆర్డినెన్సు ఫ్యాక్టరీలలో పనిచేస్తున్నవారిలో సమర్థులైనవారిని చాలా మందిని ఇండియాదొరతనంవారు బ్రిటనుకు పంపారు. వారక్కడ ట్రెయినింగును పొంది మళ్లీ యిండియాకు వచ్చారు.

## కాగితాల ఖర్చు తగ్గింపవలెను

### ఇండియా గవర్నమెంటు ఉత్తరువు

తెల్లకాగితాలఖర్చును తగ్గించి చాలా మితంగా వాడుకొనవలసియున్నది గనుక ఇండియా గవర్నమెంటువారు ఆవిషయమై చేయవలసిన ఏర్పాట్లను గూర్చి బందోబస్తులు చేయుటకు ఒక ఉద్యోగవర్గమును ఏర్పాటుచేసిరి. గవర్నమెంటు గ్రంథముద్రణములను, వ్రాతసాధన పరికరములను కంట్రోలుచేసే కంట్రోలరు యీకాగిత మితవ్యయ నిర్ణయాధికారిగా నియమింపబడెను.

ఈకాగిత మితవ్యయనిర్ణయాధికారి సెక్రటేరియటు కార్యాలయములకు, ఇతరకార్యాలయములకు వెళ్లి తాము జారీచేసిన ఉత్తరువులు సరిగా అమలుజరుగుచున్నవో లేదో తనిఖీచేయుదురు. ఈ కాగితాలఖర్చును తగ్గించు విషయమై చాలా విపులమైన యాదాస్తులు గవర్నమెంటు ఆఫీసుల కన్నింటికి ఇండియాగవర్నమెంటువారిచే జారీచేయబడెను.

ఆంధ్ర ఋగ్వేదము
అమ్మకమునకు సిద్ధముగా నున్నది
వెల తపాలఖర్చు గాక ౨-౮-౦
మేము ప్రచురింప సంకల్పించిన ఋగ్యజుస్సామాధర్వణ వేదముల ఆంధ్ర ప్రచురణములలో ఋగ్వేద ప్రథమ సంపుటి స్వరసహితముగా, ఆంధ్రదండాన్వయ తాత్పర్యములతో సిద్ధమైనది
కావలసినవారు:- వినయాశ్రమము, (వయా) పొన్నూరు.
గుంటూరు జిల్లా అని వ్రాయవలెను.

జ్వరమునకు
కార్మిక్
ఏగు మిక్చర్
ఉపయోగించండి
దాదా అండ్ కో, పి. టి. మద్రాసు.